# సిపిఐ(ఎం)కు
# ఓటెయ్యండి

వామపక్షాల్ని బలపర్చండి

# రైతుల,
# వ్యవసాయ కార్మికుల
# రక్షణ కోసం

16వ లోక్‌సభ ఎన్నికల ప్రచార కరపత్రం 2014

రైతులు, వ్యవసాయ కార్మికులను విస్మరించి భారత్ ముందుకు పోజాలదు. గత రెండు దశాబ్దాలలో కాంగ్రెస్ నాయకత్వంలోని యుపిఏ, బిజెపి నాయకత్వంలోని ఎన్‌డిఏ ప్రభుత్వాలు అనుసరించిన విధానాలు రైతాంగ వ్యవసాయాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టాయి.

## వ్యవసాయ రంగంలో యుపిఏ, ఎన్‌డిఏ విధానాలు దేనికోసం పనిచేశాయి

- వ్యవసాయ వాణిజ్య సంస్థల అపరిమిత లాభాలకోసం వ్యవసాయ కార్పొరేటీకరణ
- భూసంస్కరణల తిరోగమనం, భూ పరిమితి చట్టాలను నీరుగార్చటం
- విచక్షణా రహితంగా భూసేకరణ మరియు రియలెస్టేట్ స్పెక్యులేషన్
- వ్యవసాయ సబ్సిడీలు మరియు వ్యవసాయంలో ప్రభుత్వ పెట్టుబడుల ఉపసంహరణ
- వ్యవసాయ ఉత్పత్తుల ప్రభుత్వ సేకరణ, నిల్వ, మార్కెటింగ్ నుంచి ఉపసంహరణ
- మార్కెట్ శక్తులకు స్వేచ్ఛ ఇవ్వటం ద్వారా ధరలు గిట్టబాటు కాకపోవటం
- విస్తరణ సేవలు మరియు వ్యవసాయ పరిశోధన ప్రైవేటీకరణ
- వ్యవసాయ పెట్టుబడులపై (ఉపకరణాలపై) నియంత్రణ ఎత్తివేతతో ఆకాశాన్నంటిన వాటి ధరలు
- విత్త సరళీకరణ మరియు గ్రామీణ రుణాల కోత
- స్వేచ్ఛావాణిజ్యం మరియు వాణిజ్య సరళీకరణతో విదేశీ వస్తువుల గుమ్మరింత

- ధరల పెరుగుదలకు దారితీసిన సట్టా వ్యాపారం మరియు ముందస్తు వాణిజ్యం
- రిటైల్ మరియు వ్యవసాయంలో ఎఫ్‌డిఐలకు అనుమతిద్వారా కోట్లాది మంది జీవనాన్ని హరించటం

కాంగ్రెస్ నాయకత్వంలోని యుపిఏ మరియు దానికి ముందు బిజెపి నాయకత్వంలోని ఎన్‌డిఏ ప్రభుత్వాలు దిగువ పేర్కొన్న విధంగా భారీ మొత్తం సబ్సిడీలుగా పొందుతున్న ఐరోపా, అమెరికా మరియు ప్రపంచంలోని ఇతర ప్రాంతాల రైతులతో మన రైతాంగం పోటీపడేందుకు వ్యవసాయ సబ్సిడీలకు గణనీయంగా కోతపెట్టాయి.

**అభివృద్ధి చెందిన దేశాలతో మన వ్యవసాయ సబ్సిడీల పోలిక**

| సీ.నం | దేశం | అమెరికా డాలర్లలో ఒక రైతుకు సబ్సిడీ (1999) | రూపాయలలో ఒక రైతుకు సబ్సిడీ (1999) |
|---|---|---|---|
| 1. | కెనడా | 9000 | 5,40,000 |
| 2. | ఐరోపా యూనియన్ | 17000 | 10,20,000 |
| 3. | జపాన్ | 26000 | 15,60,000 |
| 4. | అమెరికా | 21000 | 12,60,000 |
| 5. | ఓయిసిడి | 11000 | 6,60,000 |
| 6. | భారత్ | 66 | *3960* |

ఈ విధానాలు కోట్లాది మంది చిన్న, సన్నకారు రైతులను తీవ్రమైన అగచాట్లకు గురిచేశాయి. అంతులేని రుణభారంలోకి నెట్టాయి,

అనేక మందిని ఆత్మహత్యలకు పురికొల్పాయి. పాలకవర్గాలు ప్రచారంలో పెట్టిన అవాస్తవాలు, అభూత కల్పనల పూర్వరంగంలో వాస్తవాలతోను, వెల్లడికాని నిజాలతోను వాటిని ఎదుర్కోవలసి ఉంది.

## రైతాంగ జీవనం మరియు సంక్షేమం

తన విధానాల ద్వారా రైతాంగం లబ్ది పొందిందని ప్రభుత్వం చెప్పుకుంటున్నది.

### కాని బయటకు చెప్పని నిజాలు

- 1996 మరియు 2012 మధ్య గ్రామీణ భారతంలో అత్యంత దారుణంగా 2,84,694 మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు లేదా ప్రతి అరగంటకు ఒక ఆత్మహత్య జరిగింది. రైతాంగ ఆత్మహత్యలు ప్రతిఏటా పెరుగుతున్నాయి. సగటున ఏడాదికి 15,369 మంది రైతులు 1995 మరియు 2003 మధ్య ఆత్మహత్యలకు పాల్పడ్డారు. అదే 2004-12 కాలంలో ఏటా 16,264కు పెరిగాయి. కాంగ్రెస్-ఎన్‌సిపి పాలిత మహారాష్ట్రలో 1995 నుంచి 54వేల మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ఈ మానవ విషాదానికి కాంగ్రెస్ మరియు బిజెపిల విధానాలే కారణం.

- రైతుల ఆత్మహత్యల గురించి అధికారికంగా చెప్పిన గణాంకాలలో వేలాది మంది కౌలు రైతులు, పట్టాలు లేని దళితులు, గిరిజనులు, మహిళారైతులు, అటవీ భూముల సాగుదార్లు, వ్యవసాయ కార్మికులను చేర్చలేదు. ప్రభుత్వం వీరి మరణాలను రైతాంగ ఆత్మహత్యలుగా గుర్తించటం లేదు. అంతేకాదు, గుజరాత్, చత్తీస్‌ఘర్, పంజాబ్, తృణమూల్ నాయకత్వంలోని పశ్చిమబెంగాల్ వంటి రాష్ట్రాలలో తమ విధానాల వైఫల్యాలను కప్పిపుచ్చుకొనేందుకు అనేక రైతు ఆత్మహత్యలను ఆ ప్రభుత్వాలు వెల్లడించటం లేదు. బిజెపి పాలిత చత్తీస్‌ఘర్‌లో 2006-10 మధ్య 7,500పైగా ఆత్మహత్యలు జరిగినట్లు చెప్పిన ఆ రాష్ట్రప్రభుత్వం 2011లో ఒక్క రైతు కూడా మరణించలేదని నిస్సిగ్గుగా చెప్పుకుంది.

- పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక దాదాపు వంద మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడినట్లు ప్రభుత్వం పేర్కొన్నది. కేరళలో ఎల్‌డిఎఫ్ పాలనా కాలంలో రైతాంగ ఆత్మహత్యలు లేవు, అదే కాంగ్రెస్ నాయకత్వంలోని యుడిఎఫ్ హయాంలో వందకు పైగా రైతులు మరణించారు.

## వ్యవసాయ రుణం, రుణభారం

రైతాంగానికి రుణాలను భారీగా పెంచినట్లు ప్రభుత్వం చెప్పుకుంటోంది.

### బయటకు చెప్పని నిజాలు

- 2000 దశకంలో పెరిగిన వ్యవసాయ రుణాల వలన ప్రధానంగా లబ్ధిపొందింది కార్పొరేట్ మరియు వ్యవసాయ వాణిజ్య సంస్థలు తప్ప రైతులు కాదు. మన దేశంలో అత్యధికులు చిన్న రైతులు. వారు గరిష్టంగా పొందే రుణాలు రెండు లక్షల రూపాయలకు లోపుగానే. వ్యవసాయానికి నేరుగా ఇచ్చిన మొత్తం రుణంలో 2011లో రెండు లక్షల రూపాయలకు లోపు ఇచ్చిన రుణం 48శాతమే ఉంది. ఇతర రుణాలలో ఎక్కువ భాగం కోటి రూపాయలకు పైగా ఇచ్చినవే. ఇవి పెద్ద కార్పొరేట్ మరియు వ్యవసాయ వాణిజ్య సంస్థలకు ఇచ్చినవే. ఈ రుణాలు బ్యాంకుల ద్వారా పట్టణాలు మరియు మెట్రోపాలిటన్ ఏరియాలలోని వారికే ఇచ్చినట్లు రుజువవుతున్నది. యుపిఏ ప్రభుత్వ రుణ విధానాల వలన రైతులకు బదులు కార్పొరేట్‌లే లబ్ధిపొందాయి.
- రుణ మాఫీ పథకం గురించి ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంది. అయితే వడ్డీ వ్యాపారుల వద్ద రుణాలు తీసుకున్న పెద్ద సంఖ్యలోని రైతాంగాన్ని అది విస్మరించింది. ఈ పథకంలో జరిగిన భారీ అవినీతి బయట పడింది, 22శాతం పైగా రుణాలు సందేహాస్పదమైనవని కాగ్ నివేదిక చెప్పింది. దీనికి పూర్తి భిన్నంగా కేరళలో ఎల్‌డిఎఫ్ నాయకత్వంలోని ప్రభుత్వం ఏర్పాటు చేసిన రుణ సహాయ కమిషన్ అత్యంత పారదర్శక పద్ధతుల్లో వేలాది మంది రైతుల రుణాలను రద్దు చేసింది.

కేరళలో రైతుల ఆత్మహత్యలు దాదాపు ఆగిపోయాయి. రైతుల్లో ఆశను నింపటం, ఆత్మవిశ్వాసాన్ని కలిగించే చర్యలు తీసుకోవటమే దీనికి ప్రధాన కారణం.

- కార్పొరేట్ కంపెనీలైన ఐసిఐసిఐ-లంబార్డ్, హెచ్‌డిఎఫ్‌సి-ఎర్గో, టాటా-అలయన్స్, ఎల్‌అండ్‌టి, రాయల్ సుందరమ్, రిలయన్స్ వంటి సంస్థలను తీసుకువచ్చి జాతీయ పంటల బీమా పథకాన్ని ప్రయివేటీకరించారు. ఈ కంపెనీలు రైతులు తమ నష్ట హక్కులను రుజువు చేసుకోవటానికి అసాధ్యమైన షరతులు పెట్టటంతో వారి హక్కులను నిరాకరించినట్లయింది.

## భూమిలేనితనం, భూసేకరణ మరియు గ్రామీణ పేదలు

నూతన భూసేకరణ చట్టం ద్వారా భూ బకాసురుల నుంచి రైతులను రక్షించినట్లు, న్యాయమైన పరిహారం ఇప్పిస్తున్నట్లు ప్రభుత్వం చెప్పుకుంటోంది.

### బయటకు చెప్పని నిజాలు

- యుపిఏ ప్రభుత్వ మౌలిక విధానం భూ పరిమితి చట్టాలను నీరుగార్చటం ద్వారా భూ సంస్కరణల తిరోగమనం. కాంగ్రెస్ మరియు బిజెపి ప్రభుత్వాలు రాష్ట్రాలలో భూ పరిమితి చట్టాలను నీరుగార్చాయి. వ్యవసాయ వాణిజ్య సంస్థలను రైతులతో సమంగా పరిగణించే విధంగా భూసంస్కరణల చట్ట సవరణ చేయాలని కోరేంత వరకు కర్ణాటకలో బిజెపి ప్రభుత్వం వెళ్లింది. కేరళలో కాంగ్రెస్ నాయకత్వంలోని యుడిఎఫ్ ప్రభుత్వం ధాన్యం పండే మరియు మాగాణి భూములను చట్టబద్ధంగానే స్వాధీనం చేసుకోవటానికి అవకాశం ఇచ్చేందుకు ప్రయత్నించింది.

- ఒకవైపు తమ భూమి, పశుసంపద వంటి ఆస్థులను అమ్ముకొనేందుకు వ్యవసాయ అగచాట్లు రైతాంగాన్ని వత్తిడి చేస్తున్నాయి. మరోవైపు గ్రామీణ ప్రాంతాలలో ప్రవేశిస్తున్న బహుళజాతి గుత్త సంస్థలు రైతాంగ భూములను, వారి మర్యాదను హరించివేస్తున్నాయి.

- దేశంలో భూమిలేని వారి సంఖ్య 1987-88 మరియు 2011-12 మధ్య ఆందోళనకరగా పెరిగింది. గ్రామాలలో భూమిలేని కుటుంబాలు (0.01 హెక్టార్లకంటే తక్కువ) ఈ కాలంలో 35 నుంచి 49శాతానికి పెరిగాయి. ఇదే సమయంలో ఎగువన ఉన్న పదిశాతం మంది చేతిలో ఉన్న భూమి 48 నుంచి 50శాతానికి పెరిగింది.

- తగిన పునరావాసం కల్పించకుండా పౌరులను భూమి నుంచి తొలగిస్తున్నారు. భూ సేకరణ చట్టానికి కపటపూరితంగా 'న్యాయమైన పరిహారం పొందే హక్కు మరియు భూ సేకరణలో పారదర్శక పునరావాస చట్టం 2013' అని పేరు పెట్టారు. నిజానికి అది పారదర్శకమూ కాదు, రైతులకు, జీవనాన్ని కోల్పోయేవారికి న్యాయమైన పరిహారాన్ని అందించేదీ కాదు. అమలులో ఉన్న 16 వేర్వేరు చట్టాలకు ఇది మినహాయింపు ఇచ్చింది; సెజ్ చట్టం 2005, జాతీయ రహదారుల చట్టం(1956) గనుల చట్టం(1885) వంటి ఇతర చట్టాలు ఇలా మినహాయించిన వాటిలో ఉన్నాయి. భూమినుండి తొలగించబడిన మొత్తంలో 90శాతం మేరకు వీటిద్వారానే జరిగింది. పైన పేర్కొన్న చట్టం భూ వినియోగానికి సంబంధించిన ముఖ్యమైన సమస్యలను, ముందుగా తెలియచేసిన అంగీకారం, ఆహారభద్రతను పట్టించుకోలేదు. కార్పొరేట్ లాభాలకు, రియలెస్టేట్ స్పెక్యులేషన్‌కు అనుగుణంగా వేగంగా భూములను స్వాధీనం చేసుకోవటాన్ని ఇది ప్రోత్సహిస్తుంది.

దేశం మొత్తం మీద భూ పంపిణీలో ఇప్పటికీ పశ్చిమ బెంగాల్ వామపక్ష ప్రభుత్వానిదే ఉత్తమ రికార్డు. తృణమూల్ కాంగ్రెస్ అధికారానికి వచ్చిన తరువాత అనేక మంది రైతులను భూములనుంచి వెళ్లగొట్టారు. కౌలు రైతుల రిజిస్ట్రేషన్ విషయంలో పశ్చిమబెంగాల్ వామపక్ష సంఘటన తీసుకున్న చొరవ దేశంలోనే ప్రధమం. ఇప్పుడు తృణమూల్ కాంగ్రెస్ కౌలు రైతులను బలవంతంగా తొలగిస్తున్నది. వరి పండే మరియు

మాగాణి భూములను విచక్షణా రహితంగా వేరే అవసరాలకు మార్చడం జరగకుండా కేరళలో ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం ఒక చట్టాన్ని చేసింది. వామపక్షాలు మరియు సిపిఐ(ఎం) మాత్రమే భూ సంస్కరణలు మరియు పంపిణీకి కట్టుబడి ఉన్నాయి.

## ఉత్పాదక ఖర్చు, వ్యవసాయ ధరలు, సేకరణ

వ్యవసాయ ఉత్పత్తులకు న్యాయమైన, గిట్టుబాటు ధరలను ఇచ్చినట్లు ప్రభుత్వం చెప్పుకుంటోంది.

### బయటకు చెప్పని నిజాలు

- ఎన్‌డిఎ,యుపిఎ విధానాలు మొత్తం మీద వ్యవసాయ పెట్టుబడుల ఖర్చును పెంచాయి. గత నాలుగు సంవత్సరాలలో ఎరువుల ధరలు 200శాతం పెరిగాయి. డీజిల్, విద్యుత్ ధరల పెంపుదల కారణంగా సాగునీటి కోసం వ్యయం తీవ్రంగా పెరిగింది. ఎరువుల ఉత్పత్తిని పెంచి రైతులకు చౌకగా అందించటానికి బదులు దిగుమతి చేసుకొనే పెద్ద కంపెనీలకు సాయపడేందుకు ప్రభుత్వం ఎరువుల సబ్సిడీని వినియోగించటం సిగ్గుచేటు.

- ఈ విధానాల ఫలితంగా రైతులు గిట్టుబాటు ధరలను పొందటం మాట అటుంచి సాగు ఖర్చులను కూడా పొందలేక రైతులకు వ్యవసాయం గిట్టుబాటుకావడం లేదు. ప్రకటిస్తున్న కనీస మద్దతుధరలు అత్యధిక పంటల పెట్టుబడిఖర్చులను కూడా రాబట్టేవిగా లేవు. స్వామినాథన్ కమిషన్ కనీస మద్దతు ధరలు పూర్తి ఉత్పత్తి ఖర్చులు వచ్చే విధంగా దానిపై అదనంగా 50శాతం వచ్చే విధంగా నిర్ణయించాలని సిఫార్సు చేసింది. అయితే దీన్ని ప్రభుత్వం విస్మరించింది.

- కనీస మద్దతు ధరలను ప్రకటించినప్పటికీ కొన్ని రాష్ట్రాలలో సేకరణ ఉండటం లేదు. దీని వలన కొన్ని రాష్ట్రాలలో 2012-13లో ధాన్యం కనీస మద్దతు ధర క్వింటాలుకు రు.1250 కాగా, రు.650 మాత్రమే రైతులు పొందారు. పంచదార

పరిశ్రమను నియంత్రణల నుంచి తప్పించటం పంచదార కంపెనీల లబ్ధికి దారితీసింది. వేలాది కోట్ల రూపాయల చెరకు బకాయిలు పేరుకుపోయి రైతులను అగచాట్ల పాలు చేసింది.

- తగిన సాంకేతిక పరిజ్ఞాన అభివృద్ధి, విస్తరణ సేవల ద్వారా సాగు ఖర్చు తగ్గించేందుకు గట్టి ప్రయత్నాలు చేయలేదు. మరోవైపు వ్యవసాయ వాణిజ్య సంస్థలైన మాన్‌శాంటో, డ్యూపాంట్, కార్గిల్, టాటా కెమికల్స్, బిర్లా, రిలయన్స్, యుబి ఇతర గ్రూప్‌ల దోపిడీ, వాటి పట్టు పెరుగుతున్నవి. ఈ సంస్థలు యుపిఏ, ఎన్‌డిఏ ప్రభుత్వాల హాల్‌మార్క్‌గా మారాయి.

## వ్యవసాయ పురోగతి మరియు ప్రభుత్వ ఖర్చు

వ్యవసాయంలో ప్రభుత్వ పెట్టుబడి పెరిగినట్లు ప్రభుత్వం చెప్పుకుంటోంది.

### బయటకు చెప్పని నిజాలు

- వ్యవసాయాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వాస్తవమనడానికి 2011-12 మరియు 2012-13లో వ్యవసాయ వృద్ధిరేటు 1.8శాతానికి పడిపోవటం నిదర్శనం. ఒకవైపు అధిక సంఖ్యలో జనం వ్యవసాయం మరియు అనుబంధ కార్యకలాపాలపై ఆధారపడి ఉన్నప్పటికీ, జిడిపిలో దీని వాటా 2011-12లో 14శాతానికి పడిపోయింది.

- వ్యవసాయంపై ప్రభుత్వ నిజ పెట్టుబడి క్రమంగా తగ్గిపోతోంది. ఇది వ్యవసాయ ఉత్పాదకత మరియు ఉత్పత్తిపై తీవ్ర ప్రతికూల ప్రభావాలను కలిగిస్తోంది. జిడిపితో పోల్చితే గ్రామీణాభివృద్ధి ఖర్చు బాగా తగ్గిపోయింది. యుపిఏ-2 హయాంలో గ్రామీణాభివృద్ధి ఖర్చు జిడిపిలో 2009-10 నుంచి 2012-13 మధ్య 1.1 నుంచి 0.7శాతానికి పడిపోయింది. ఫలితంగా రైతాంగ ఆదాయాలు పడిపోతున్నాయి. దిగుబడులు గిడసబారాయి, భూసారం తగ్గుతున్నది, సాగునీటి సౌకర్యాల

కొరత,పెట్టుబడులు ప్రియం కావటం, గిట్టుబాటు కాని ధరలు, సేకరణకు గ్యారంటీ లేకపోవటం అన్నీ కలిసి రైతాంగ ఆదాయాలకు ప్రతికూలంగా మారుతున్నాయి.

## గ్రామీణాభివృద్ధి మరియు ఉపాధి పథకం

- ప్రతి గ్రామీణ కుటుంబంలోని ఒక సభ్యుడు లేదా సభ్యురాలికి ఏడాదికి వందరోజుల ఉపాధి హామీకి చట్టం (రేగా) చేయటం ఒక పెద్ద ముందడుగు. పార్లమెంట్ లోపలా వెలుపలా సిపిఐ(ఎం) ఇతర వామపక్షాలు పోరాడిన ఫలితమిది. ఎంతో బలహీనమైన మరియు అరకొరగా చేసిన ప్రతిపాదనలు ప్రభుత్వం తగిన విధంగా సవరించబడ్డాయి. కానీ ప్రభుత్వం ఈ చట్టానికి తక్కువ కేటాయింపులు, సకాలంలో నిర్ణయాలు చేయకుండా దీన్ని దెబ్బతీసింది. నిరంతరం చౌక శ్రమశక్తి లభ్యతను కోరుకొనే బడా భూస్వాములు మరియు పెద్ద వ్యవసాయ వ్యాపారుల వత్తిడికి ప్రభుత్వం లొంగిపోయింది. మహారాష్ట్ర, పంజాబ్, హర్యానా వంటి రాష్ట్ర ప్రభుత్వాలు, కాంగ్రెస్,బిజెపి వాటి మిత్రపక్షాలు ఎవరున్నా ఈ పథకానికి తూట్లుపొడిచారు. రేగా పథకానికి భారీ కేటాయింపులు, గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి ద్వారా గ్రామీణ జీవన రూపురేఖలను మార్చివేసినట్లు ప్రభుత్వ చెప్పుకుంటోంది.

### బయటకు చెప్పని నిజాలు

- యుపిఏ 2 హయాంలో రేగా పథకానికి కేటాయింపులు జిడిపి శాతాలతో చూస్తే 2009-10 నుంచి 2012-13 మధ్య 0.6 నుంచి 0.4శాతానికి తగ్గిపోయాయి. సిగ్గుచేటైన విషయం ఏమంటే కేటాయించిన మొత్తంలో మూడోవంతు ఖర్చు కాలేదు.

- కుటుంబానికి వందరోజుల పనికి బదులు ఈ కాలంలోనే సగటు పని దినాలు 54 నుంచి 43కు పడిపోయాయి. 2012-13లో అవి మరింత తగ్గి 36కు దిగజారాయి. పశ్చిమబెంగాల్‌లోని తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం 14-35 రోజుల మధ్యే పని కల్పించింది. ఇది జాతీయ సగటు కంటే ఎంతో తక్కువ.

- పని కోరుతున్న వారికి నిరాకరిస్తున్నారు. దాదాపు ఏ రాష్ట్రంలోనూ నిరుద్యోగ భృతి ఇవ్వటం లేదు. దిగ్భ్రాంతికరమైన విషయం ఏమంటే ఎనిమిది రాష్ట్రాలలో 2006-2009 మధ్య కేవలం 4,078 మంది కార్మికులకే నామమాత్రంగా నిరుద్యోగభృతి చెల్లించారు. పనిచేసిన పదిహేను రోజులలోగా వేతనాలు చెల్లించాలన్న నిబంధనను కూడా పాటించటం లేదు. వేతన చెల్లింపులో జాప్యం కారణంగా జార్ఖండ్, మహారాష్ట్రలో కార్మికుల ఆత్మహత్యలు సంభవించాయి.

- త్రిపురలోని వామపక్ష సంఘటన ప్రభుత్వం రేగా పథకం కింద ఉన్న నిధుల వినియోగంలో ఉత్తమ ప్రగతి నమోదు చేసింది. అదే విధంగా ఉపాధి అవకాశాలను కల్పించింది. త్రిపురలో మొత్తంగా 87పని దినాలు సగటున కల్పించగా గిరిజనులకు అవి 92 రోజులు ఉన్నాయి.

- భారత్ నిర్మాణ్ కార్యక్రమం గ్రామీణ భారతంలో కీలకమైన మౌలిక సదుపాయాల కల్పనకు ఉద్దేశించినది, గమనించదగిన ఎలాంటి పురోగతిని సాధించలేదు. కాంగ్రెస్-ఎన్‌సిపి పాలిత మహారాష్ట్రలో 70వేల కోట్ల రూపాయల సాగునీటి పథకాల కుంభకోణం జరిగింది. కాంగ్రెస్,ఎన్‌సిపి, బిజెపి నాయకులు ప్రజా ధనాన్ని బొక్కారు. గత పది సంవత్సరాలలో మహారాష్ట్రలో సాగునీటి సౌకర్యం ఉన్న భూమి పెరుగుదల కేవలం 0.1శాతమే, దేశంలో అత్యంత తక్కువ అభివృద్ధి రేటు ఇది. ఇదేమాదిరి అక్రమాలు మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, కర్ణాటకలో కూడా జరిగాయి.

## వాణిజ్య సరళీకరణ మరియు వ్యవసాయ కార్పొరేటీకరణ

వాణిజ్య సరళీకరణ, స్వేచ్ఛావాణిజ్య ఒప్పందాలు, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, మరియు ప్రపంచ వాణిజ్య సంస్థతో మంత్రిత్వశాఖల ఒప్పందాలు భారతీయ రైతులకు లబ్ధి చేకూర్చుతున్నట్లు ప్రభుత్వం చెబుతోంది.

## బయటకు చెప్పని నిజాలు

- యుపిఏ మరియు ఎన్‌డిఏ ప్రభుత్వ వాణిజ్య విధానాలు మన దేశ సార్వభౌమత్వ హక్కులకే ముప్పుగా, ఫెడరల్ వ్యవస్థ సూత్రాలకు వ్యతిరేకంగా పరిణమించాయి. పార్లమెంటరీ నియమాలను ఉల్లంఘించి దొడ్డిదారిన వాటిని రుద్దుతున్నారు.

- వ్యవసాయంలో వ్యూహాత్మక సహకారం పేరుతో జ్ఞాన చౌరవను(నాలెడ్జి ఇనీషియేటివ్–కెఐఏ) ప్రారంభించారు. ఈ బోర్డులో ఐటిసి, ఫిక్కి, సిఐఐలతో పాటు, విత్తనాలు, ఆహారం, చిల్లర వర్తకంలో అమెరికా గుత్త సంస్థలైన మాన్‌శాంటో, ఆర్చెర్ డేనియల్స్–మిడ్‌లాండ్ మరియు వాల్‌మార్ట్ వంటి వాటికి ప్రాతినిధ్యం కల్పించారు. ఇది ఏర్పడినప్పటి నుంచీ దేశంలో వ్యవసాయ విధానం, పరిశోధన ఎలా ఉండాలో మార్గదర్శనాన్ని ఆదేశిస్తున్నది. మన దేశ వ్యవసాయ పరిశోధన, విస్తరణ మరియు విధానాలను రూపొందించే వ్యవస్థలలోకి కెఐఏ ద్వారా అమెరికా వ్యవసాయవాణిజ్య సంస్థలు చొరబడుతున్నాయి.

- డబ్ల్యుటివో మంత్రిత్వ నిర్ణయం కింద కాంగ్రెస్ నాయకత్వంలోని యుపిఏ ప్రభుత్వం రైతాంగ మరియు పేదల ప్రయోజనాలతో రాజీపడింది. ఈ కారణంగా కనీస మద్దతు ధరల పంటల జాబితాను విస్తరించేందుకు వీలులేదు. పప్పుధాన్యాలు, వంటనూనెల వంటివి ప్రపంచ వాణిజ్య సంస్థ జాబితాలో సాంప్రదాయకమైనవిగా పరిగణించిన వాటిని తప్ప ఇతర పంటలను కనీస మద్దతు ధరల పరిధిలోకి తీసుకురావటానికి లేదు. ఒప్పందం జరిగిన తేదీ నాటికి ఎంత ఆహార ధాన్యాల సేకరణ జరిగిందో అంతకు మించి సేకరణ పెంచటానికి లేదు, ఇది ఆహార భద్రతా పథకాన్ని అమలు జరపటానికి తీవ్ర సమస్యలను సృష్టించనుంది. ఇదే విధంగా పలు పంటలకు కనీస మద్దతు ధరలను కూడా స్థంభింపచేసే అవకాశం ఉంది.

- ధనిక దేశాలు పత్తి ఎగుమతికి అందచేస్తున్న సబ్సిడీల వంటి వాటిని నిరోధించటంలో ప్రపంచ వాణిజ్య సంస్థ విఫలమైంది. అమెరికా, ఐరోపా యూనియన్‌లు తమ స్థానిక సబ్సిడీలు అదే విధంగా ఎగుమతి సబ్సిడీలను కొనసాగిస్తూ ముందుకు పోతున్నాయి. 1995–2010 మధ్య అమెరికా తన సబ్సిడీలను 61 నుంచి 130 బిలియన్ డాలర్లకు పెంచింది. ఇదే విధంగా ఐరోపా యూనియన్ 2006–09 మధ్య 90–79 బిలియన్ యూరోల మధ్య సబ్సిడీలు ఇచ్చింది.

- కాంగ్రెస్ అదే విధంగా బిజెపి వాటి మిత్రపక్షాల పాలిత రాష్ట్రాలు విస్తరణ సేవలను ప్రయివేటీకరించాయి. రాజస్థాన్‌లో మాన్‌శాంటో, డ్యూపాంట్, బేయర్, పెప్సీ,కార్గిల్,శాబ్ మిల్లర్,లుపిన్ మరికొన్ని భారతీయ కంపెనీలకు వ్యవసాయ గేట్లను తెరిచారు. రాజస్థాన్, గుజరాత్‌లలో మాన్‌శాంటోకు గోల్డెన్ రే, సన్‌షైన్ పేరుతో రెండు పెద్ద మొక్కజొన్న ప్రాజక్టులున్నాయి. అక్కడ రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కంపెనీల నుంచి హైబ్రిడ్ విత్తనాలు కొనుగోలు చేసి రైతాంగానికి పంపిణీ చేస్తాయి, ఇందుకయ్యే ఖర్చును రాష్ట్రీయ కృషి వికాస యోజన పథకం భరిస్తుంది.

- యుపిఏ ప్రభుత్వం అనేక స్వేచ్ఛావాణిజ్య ఒప్పందాలు చేసుకుంటున్నది. వివిధ దేశాలు, ప్రాంతీయ బృందాలతో ఇండో–ఆసియన్ ఎఫ్‌టిఏ కింద మరో 56 పథకాలపై ఒప్పందాలు చేసుకున్నది. ఐరోపా యూనియన్‌తో రహస్య చర్చలు జరుపుతూ ఒప్పందం చేసుకునేందుకు ముందుకు పోతున్నది. ఈ ఒప్పందాలన్నీ దేశీయ మార్కెట్‌ను భారతీయ రైతును దెబ్బతీస్తాయి.

- విత్తన అభివృద్ధిలో నూరుశాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, విత్తేయంత్రాలు, మరియు సేవలకు సంబంధించి వ్యవసాయ అనుబంధ రంగాలలో పెట్టుబడులను అనుమతించటం జరిగింది. విత్తన ధరలు లేదా ప్రతిఫలంపై ఎలాంటి అదుపు ఉండదు, విత్తన గుత్త సంస్థలు మరింత బలపడతాయి.

- తోటల రంగంలో కూడా నూరుశాతం ఎఫ్‌డిఐని అనుమతిస్తున్నారు. ఇది భవిష్యత్‌లో రియలెస్టేట్ సట్టా కార్యకలాపాలకు భూ వినియోగ మార్పులకు దారి తీసే అవకాశం ఉంది. భారతీయ వ్యవసాయంపై ప్రభుత్వ–ప్రయివేటు భాగస్వామ్యం(పిపిపి) రూపంలో తాజాగా దాడిని ఎక్కు పెట్టారు. ఏకీకృత వ్యవసాయ అభివృద్ధి పథకం(పిపిపి–ఐఏడి) పేరుతో ప్రపంచ వాణిజ్య వేదిక ఆధ్వర్యంలో నూతన వ్యవసాయ చొరవ పేరుతో ఇది జరగబోతోంది. దీన్ని ప్రపంచ ఆర్థిక వేదిక, మరియు మెకన్సీ కంపెనీ సంయుక్తంగా ముందుకు తెచ్చాయి. దీనికి 26 ప్రపంచ భాగస్వామ్య కంపెనీలు ముందుకు వచ్చాయి. ఆర్చర్ డేనియల్ మిడ్‌లాండ్, బాస్ఫ్,బేయర్, కోకా కోలా, డ్యూపాంట్, హెయిన్‌కెన్, మోన్‌శాంటో,నెస్లే, పెప్సీ, శాబ్‌మిల్లర్, సిజెంటా, వాల్‌మార్ట్ కంపెనీలు ఉన్నాయి.

- లోక్‌సభ ఎన్నికల ప్రకటన సందర్భంగా పర్యావరణం మరియు అడవుల మంత్రిత్వశాఖ మోన్‌శాంటో ఇతర వ్యవసాయ వాణిజ్య కంపెనీల కోరిక మేరకు జన్యుమార్పిడి పంటల క్షేత్ర ప్రయోగాలకు అనుమతి ఇచ్చింది. గట్టి జీవ రక్షణ నిబంధనలు, జీవ వైవిధ్యానికి జరిగే హాని గురించి తలెత్తిన ఆందోళనలను, విత్తన వెల, నష్టాలను ఎవరు చెల్లించాలనేదానిని పట్టించుకోలేదు. దొడ్డిదారిన చేసిన ఈ తొందరపాటు ప్రకటన తీరు సందేహాలకు తావిస్తున్నది.

కాంగ్రెస్, బిజెపిలు రెండూ ఈ రైతాంగ వ్యతిరేక విధానాలకే కట్టుబడి ఉన్నాయి.

ఇతర సమస్యలతో పాటు సిపిఐ(ఎం) భూసంస్కరణలు మరియు భూమిలేని పేదలకు భూ పంపిణీకి కట్టుబడి ఉంది. నామమాత్ర పరిహారం ఇచ్చి భూమిని స్వాధీనం చేసుకొనే కార్పొరేట్లను గట్టిగా వ్యతిరేకిస్తున్నది.

రైతులకు సాగు ఖర్చులపై 50శాతం అదనంగా లభించేలా కనీస మద్దతు ధరలను నిర్ణయించాలన్న స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు జరపాలని డిమాండ్

చేస్తున్నది. గట్టి సేకరణ విధానం ఉండాలని కోరుతున్నది. ప్రపంచ మార్కెట్ వడిదుడుకులు, ఇతర కారణాలతో తలెత్తే వడిదుడుకులను తట్టుకొనేందుకు ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నది.

రైతుల ప్రయోజనాలతో రాజీపడే స్వేచ్ఛావాణిజ్య ఒప్పందాలను సిపిఐ(ఎం) వ్యతిరేకిస్తున్నది. రైతుల ఆదాయాలను, గ్రామీణ పేదల కొనుగోలు శక్తిని పెంచే వ్యవసాయ అభివృద్ధికి నిధులను భారీగా పెంచాలని కోరుతున్నది.

వ్యవసాయ కార్మికులకు సామాజిక భద్రత చర్యలు, రేగా పథకం కింద ఏడాదికి 200 రోజులు ఉపాధి అవకాశాలు పెంచాలని, రోజుకు కనీస వేతనం రు300 ఉండాలని సిపిఐ(ఎం) కోరుతున్నది.

**రైతాంగ వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు, భారత వ్యవసాయం, రైతులు, వ్యవసాయ కార్మికులను రక్షించేందుకు సిపిఐ(ఎం) ఓటు వేయండి, వామపక్షాలను బలపరచండి.**


**వెల :₹ 2/-**

__ప్రచురణ కర్త :__

**భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) తరఫున**
**జె. జయరాం, హౌస్ నెం. 1-1-60/2, యం.బి.భవన్,**
**ఆర్‌టిసి క్రాస్ రోడ్స్, ముషీరాబాదు, హైదరాబాద్ -20**